# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం 13 ఆగస్టు 2024 పేజీలు : 12 Digital Edition


## నా అవయవాలు దానం చేస్తున్న'..

### ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రతిజ్ఞ..



**ప్రజా గొంతుక డెస్క్**

హైదరాబాద్లో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామినేని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పాల్గొన్నారు. మన దేశంలో ఎవరైనా మరణించిన తర్వాత వారి దేహాలను ఖననం లేదా దహనం చేస్తుంటారని తెలిపారు. హైదరాబాద్లో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామినేని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పాల్గొన్నారు. మన దేశంలో ఎవరైనా మరణించిన తర్వాత వారి దేహాలను ఖననం లేదా దహనం చేస్తుంటారని తెలిపారు. అలా చేసేముందు వారి శరీరంలో ముఖ్యమైన అవయవాలు దానం చేస్తే మరో 8 ప్రాణాలు బతుకుతాయని సజ్జనార్ తెలిపారు. తాను మరణానంతరం తన అవయవాలు దానం చేస్తున్నట్లు ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ కూడా ఈ విషయంలో ముందుకు రావాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా ఆగస్టు 13వ తేదీని ప్రపంచ అవయవదాన దినోత్సవంగా చేసుకుంటారని తెలిపారు.

## సెక్యూరిటీ లేకపోతే ప్రజలు

### తిరగబడతారు అని జగన్ భయం

**ప్రజా గొంతుక డెస్క్**



మాజీ సీఎం వైఎస్ జగన్ భద్రతను ఎవరూ తొలగించలేదని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జగన్ అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ లేకపోతే ప్రజలు తిరగబడతారని భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రూల్స్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన భద్రత కల్పించామని చెప్పారు. రాష్ట్రంలో 20వేల మంది పోలీసుల కొరత ఉంటే ఆయనకు 900 మంది సెక్యూరిటీ కావాలా అని మండిపడ్డారు.రాజమండ్రి సెంట్రల్ జైలును హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. జైలు ఆధ్వర్యంలో పెట్రోలు బంక్ను ప్రారంభించిన అనంతరం.. సెంట్రల్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక హోం మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును జైలుకు పంపించడాన్ని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. తమ నాయకుడిని 53 రోజులు అన్యాయంగా జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులు గుర్తుకువచ్చి బాధగా అనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమ కేసులకు చంద్రబాబు కూడా బాధితుడిగా మారారని పేర్కొన్నారు. అక్రమ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి పడిపోయాయని తెలిపారు. వాళ్ల పాపాలు పండాయని.. అందుకే జన నాయకుడిని బాధపెట్టిన వైసీపీని పాతాళానికి తొక్కేలా ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు.రానున్న రోజుల్లో సెంట్రల్ జైలులో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వంగలపూడి అనిత తెలిపారు. జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బంది తరహాలో తమకు కూడా ఈఎల్స్ కావాలని జైలు సిబ్బంది అడిగారని.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సెంట్రల్ జైలులో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ను కూడా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు..

## విజయవంతంగా ముగిసిన అమెరికా పర్యటన

### 19 కంపెనీలతో సంప్రదింపులు.. ఒప్పందాలు
### దక్షిణకొరియాకు బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి



**ప్రజా గొంతుక డెస్క్**

ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. దీంతో రాష్ట్రంలో 30750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈ నెల 3వ తేదీన అమెరికా పర్యటనకు బయల్దేరింది. ముఖ్యమంత్రి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు యాభైకి పైగా బిజినెస్ మీటింగ్, మూడు రౌండ్ మీటింగ్లలో పాల్గొంది. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి. ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్, చార్లెస్ స్క్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, ఆమ్జెన్, జొయిటిస్, హెచ్సీఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా, థర్మో ఫిషర్, ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్, మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలు రాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది. శనివారం అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని ముఖ్యమంత్రి దక్షిణ కొరియాకు బయల్దేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు. తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు తరలిరావటం శుభసూచకమని అన్నారు. అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని అభిప్రాయపడ్డారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్సిపి కి మెజార్టీ ఉంది గెలుస్తాం



**ప్రజా గొంతుక డెస్క్**

విశాఖపట్నం ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైఎస్సార్సీపీకి పూర్తిగా బలం ఉందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణఅన్నారు. అనైతికంగా కూటమి సర్కార్ ఎందుకు అభ్యర్థిని పోటీలో నిలుపుతోందని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమవారం బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరారు. ఈ క్రమంలోనే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేశాను. మాకు సంఖ్యా బలం ఉంది. వైఎస్సార్సీపీ తప్పకుండా విజయం సాధిస్తుంది. మాకు 530 మందికి పైగా ప్రజాప్రతినిధుల బలం ఉన్నప్పుడు కూటమి అభ్యర్థిని ఎందుకు బరిలో నిలుపుతోంది?. వైఎస్సార్సీపీకి బలం ఉన్నప్పుడు అనైతికంగా ఎందుకు అభ్యర్థిని పెడుతున్నారు.ఒకవేళ టీడీపీ కనుక అభ్యర్థిని నిలబెడితే అది దుశ్చర్య అవుతుంది. ఇదిమే వ్యాపారం కాదు. మెజార్టీ ఉంది కాబట్టే పోటీ చేస్తున్నాం అన్నారు

## కాంగ్రెస్ రాగానే వ్యవసాయానికి గడ్డుకాలం

**ప్రజా గొంతుక డెస్క్**

కేసీఆర్ పాలనలో సాగుకు స్వర్ణయుగమని.. కాంగ్రెస్ రాగానే వ్యవసాయానికి గడ్డుకాలం వచ్చిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఒక్క ఏడాదిలోనే 15.30 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గిందని... ఇదే ఆగమవుతున్న తెలంగాణ రైతు బతుకుకు తొలి ప్రమాద సంకేతమని పేర్కొన్నారు. దశాబ్ద కాలంలోనే దేశానికే అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణలో 8 నెలల్లో ఎందుకింత విధ్వంసమని ప్రశ్నించారు. మొన్న వ్యవసాయానికి కరెంట్ కట్.. నిన్న రుణమాఫీలో రైతుల సంఖ్య కట్.. నేడు సాగయ్యే భూవిస్తీర్ణం కట్ అని ఎద్దేవా చేశారు.రుణమాఫీ పేరుతో మభ్యపెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ అవస్థ. సీఎం మాటలు కోటలు దాటుతున్నాయ్ కానీ చేతలు సచివాలయం గేటు దాటడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకునే విజన్ లేదు. బురద రాజకీయాలు తప్ప... కాంగ్రెస్ పాలనలో రైతు బతుకుకు భరోసానే లేదు. అప్పుల బాధతో అన్నదాతలు, కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ తెలంగాణలో సాగువిస్తీర్ణం తగ్గడానికి కారణాలు" అని కేటీఆర్ విమర్శించారు.




## కష్టపడ్డది కేసీఆర్.. క్రెడిట్ కాంగ్రెస్ ది

**ప్రజా గొంతుక డెస్క్**

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై సెటైరికల్ కామెంట్స్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మిస్తూ..కాంగ్రెస్ క్రెడిట్ కొట్టేయాలని చూస్తోందన్నారు. రిబ్బన్ కటింగ్ అవకాశం వచ్చిందని.. ప్రాజెక్టును తామే కట్టినట్లు కలరింగ్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.కాగా, హరీష్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మంలోని సీతారామ ప్రాజెక్టు ప్రారంభం కోసం కాంగ్రెస్ నేతలు తెగ హడావుడి చేస్తున్నారు. రోజుకో మంత్రి వెళ్లి ప్రాజెక్టు సందర్శనలు చేస్తున్నారన్నారు. అసలు ఆ ప్రాజెక్ట్‌ను నిర్మించింది కేసీఆర్. ఆయన నిర్మించిన ప్రాజెక్ట్‌కు కాంగ్రెస్ క్రెడిట్ కొట్టేయాలని చూస్తోంది. ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ పార్టీనే నిర్మించినట్టు ఫుల్ కలరింగ్ ఇస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో మేము చేసిన అభివృద్ధిని తాము చేసినట్టు చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారింది కాబట్టి.. బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్ట్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్నారు. ఆనాడు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ప్రాజెక్ట్‌ను కట్టింది కేసీఆర్ అని చెప్పారు. ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ కట్టిందని చెబుతున్నారు. పబ్లిసిటీ కోసం మాత్రమే ఈ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చండి అంటూ హితవు పలికారు.



# వీర జవాన్ జ్ఞాపకార్థంగా





అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకి నోట్ బుక్స్ పంపిణి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం //మధారిగూడెం// నల్లగొండ జిల్లా//

అమర వీర జవాన్ కీ"శే" ఈరేటి మహేష్ యొక్క జ్ఞాపకార్థంగా అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధారిగూడేం గ్రామంలోని గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో చదివే విద్యార్థులకి నోట్ బుక్స్, కంబాక్స్ లు అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేరూరు దేవస్థానం కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి మాట్లాడుతూ చిన్న వయసు లోనే ఈరేటీ మహేష్ దేశసేవ కోసం ఆర్మీ లో చేరడం దురదృష్టవశాత్తు అక్కడి వాతావరణం అనూకలించక స్వర్గస్తులయ్యారు వారి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటున్నాను అన్నారుఈ కార్యక్రమం లో పాల్గొన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరాసింగ్ మాట్లాడుతూఅమీర్అలీ ఫౌండేషన్ వారు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈరోజు విద్యార్థులకు నోట్ బుక్స్ అందించేందుకు ముందుకురావడం అభినందనీయం అన్నారుఅమీర్అలీ మాట్లాడుతూ మన మధారిగూడేం గ్రామం నుండి తన ఇద్దరు బిడ్డలని దేశసేవ కోసం పంపించినాఈరేటీ మహేష్ అమ్మ నాన్న కి వందనంమనం ఈరోజు ప్రశాంతంగా ఎవరి జీవితం వాళ్ళు జీవిస్తున్నాం అంటేదేశ సరిహద్దుల్లో భారతసైనికులు ఉన్నారనే భరోసా తోనే ఈరోజు ఈరేటి మహేష్ యొక్క జ్ఞాపకార్థం విద్యార్థులకి నోట్ బుక్స్ అందించి అమర వీరులకి నివాళి అర్పించామని అన్నారు ఈ కార్యక్రమం లో పార్వతమ్మ గ్రామ సర్పంచ్ సైదులు రావుల వెంకటేశ్వర్లు నజీర్ పాష ,పోశం శ్రీనివాస్, సర్వర్ ,జాని, కట్టా మనోహర్, చేన్ను నరసింహారెడ్డి,కట్టా మధు,ఆర్.శ్రీను జాని,జహీర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ కరాటే టోర్నమెంట్లో విజయభేరి మోగించిన హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాలియా//నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా కరాటే స్టూడెంట్స్ 38వ నేషనల్ షాటోఖాన్ కరాటేఛాంపియన్ షిప్ 2024.ఆదివారం నకిరేకల్ లో జరిగిన 38%ష్ట్ర% నేషనల్ కరాటే టోర్నమెంట్లో విజయభేరి మోగించిన హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు.ఒకటి స్వర్ణ పథకము.రెండు వెండి పథకం.మూడు కాంస్య. పథకాలు.సాధించారు.1)ఆర్.సిద్దేశ్వరరాయ్.స్వర్ణ పథకము.2) బి.కార్తికేయ. వెండి పతకము.3).వి.సుదీక్ష కాంస్య పథకము.4).పి.మాన్యకాంస్య పథకము.5).ఎన్. అంజలి.కాంస్య పథకము.6).కే.రామ్ చరణ్.కాంస్య పథకం.7).టి హర్షిత. కాంస్య పథకంలు. సాధించారు.వీరికి శిక్షణ ఇచ్చింది.కె.సైదులు కరాటే మాస్టర్. బ్లాక్ బెల్ట్ 2వ డాన్.వీరిని. కరస్పాండెంట్.మేడిపల్లి మోహన్ రావుసార్ డైరెక్టర్ శ్రీ తడకమల్ల శ్రీనివాసులుసార్. ప్రిన్సిపాల్ ఎన్ గోపి నాయర్.పీ ఐ టి యడవెల్లి రాంబాబు సార్.వి విజయ్ సార్ మరియు ఉపాధ్యాయ బృందం.విద్యార్థులను అభినందించారు

## నగదు పంపినీతో మాత్రమే మత్స్యకారుల బతుకులు మారేను



పోతరవేని క్రాంతిజిల్లా డైరెక్టర్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం
ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 12

మత్స్యకారులకు ప్రతి సంవత్సరం జూన్ నెలలో అందించవలసిన ఉచిత చేప పిల్లలు ఆగస్టు రెండో వారం వచ్చినప్పటికీ ఇంకా అందుబాటులోకి రాలేదు.. గత ప్రభుత్వం మత్స్యకారులకు చేపపిల్లలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెంది టెండర్ ప్రక్రియ ద్వారా అందించే క్రమంలో నాసిరకం చేప పిల్లలను అందించడం కాంట్రాక్టర్లకు సరైన సమయంలో డబ్బులు చెల్లించకపోవడం మూలంగా ఈసంవత్సరం టెండర్ నోటిఫికేషన్ వచ్చినప్పటికీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు.. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు చేప పిల్లలు ఇవ్వడానికి బదులుగా నగదు పంపిణీ కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చారు ఇదే విషయాన్ని కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మత్స్యకారులకు నగదు సహకారం చేయాలనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయం గురించి పునరాలోచన చేసి త్వరితగతిన మత్స్యకారుల గురించి సరైన నిర్ణయం తీసుకొని స్పందిస్తుందని కోరుకుంటున్నాం లేనియెడల సమస్య తీవ్ర రూపం దాలిస్తే ఎటువంటి పోరాటానికైనా మత్స్యకారులు వెనుకాడేది ఉండదు..నగదు పంపిణీ ద్వారా నాణ్యమైన చేప పిల్లలను సరైన సమయంలో కొనుగోలు చేసుకొని మత్స్య కారుల జీవితాలు బాగుపడుతాయి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో పూర్తిగా విఫలం చెందినందున మత్స్యకారులు చాలా ఇబ్బందులకు గురైనందున కనీసం ఈసారైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకొని మత్స్యకారులను ఆదుకోవాలని మంత్రివర్యులు శ్రీధర్ బాబు కూడా ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత తొరగ పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం...

## ప్రజా సమస్యలపై ప్రజావాణిలో సిపిఎం దరఖాస్తులు



సోమవారం బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రజా సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ లపై ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు అందులో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు కరెంటువాడుకున్న వారికి ఉచితం. విద్యుత్తు వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తులు గృహజ్యోతి పథకం వద్ద టిక్ మార్కు కొట్టినను కొంతమంది పేర్లు కంప్యూటర్లో టిక్ మార్కు నమోదు కాకపోవటం వలన వారికి విద్యుత్ బిల్లులు వస్తున్నాయి వారిని ఆ బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ వారు ఒత్తిడి చేస్తున్నారు. అర్హత ఉన్న వారికి జీరో బిల్లు వచ్చే విధంగాచూడాలని ఒక దరఖాస్తుని సమర్పించారు అలాగే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నను పాసు బుక్కు రద్దు కాలేదని కన్వర్షన్ అయిన భూముల పాసుబుక్స్ వెంటనేరద్దు చేయాలని మరో వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకమిటీసభ్యులు గుగులోతు పంతు, తెల్లాకుల శ్రీనివాస్, శాఖసభ్యులు ఉప్పర శ్రీను, గద్దె రామారావు పాల్గొన్నారు

## తిమ్మంపేట పాఠశాలలో చిత్రకళా పోటీలు





కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమందాతలు,పెద్దల చేతుల మీదుగా బహుమతి ప్రధానంవినూత్న కార్యక్రమానికి విశేష స్పందన...
ప్రజాగొంతుక ఆగస్టు 12 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహించిన చిత్రకళా పోటీలు,బహుమతి ప్రధానోత్సవం తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉత్సాహకరమైన వాతావరణానికి వేదికైంది.కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారులకు చిత్రకళ పోటీలు,బహుమతి ప్రధానోత్సవం జరిగింది.చిన్నారుల్లోనే కళాతృష్ణ,నైపుణ్యత,ఆసక్తి వెలికి తీసే ఉద్దేశంతో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు చిత్రకళ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో విజేతలకు సమస్త నిర్వాహకులు కల్పన చౌదరి,గ్రామ పెద్దలు తాంద్ర ప్రభాకర్,ఫౌండేషన్ సభ్యులు రూప్ల నాయక్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది.వినూత్న కార్యక్రమానికి విశేష స్పందన.....విద్యతోపాటు వికాసానికి అవకాశం ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థులను సృజనాత్మకత వెలికి తీయబడుతుందని భావించిన కొల్లి ఫౌండేషన్ నిర్వాహకులు కల్పన చౌదరి తిమ్మంపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యార్థులకు చిత్రకళా పోటీలు నిర్వహించి ఆసక్తి చూపిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన నిర్వహించారు.ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్యత వెలుగులోకి వస్తాయని కొల్లి ఫౌండేషన్ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.స్ఫూర్తి దాయకం ప్రధానోపాధ్యాయులు బి శంకర్ విద్యార్థుల్లోని నైపుణ్యతను వెలికి తీయాలనే సదుద్దేశంతో ఒక స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయమని తిమ్మంపేట గ్రామ లాంటి ఏజెన్సీ ఏరియా పాఠశాలలో కార్యక్రమాన్ని చేపట్టడం నలుగురికి స్ఫూర్తిదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శంకర అభిప్రాయపడ్డారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లోని సృజనాత్మకత నైపుణ్యత వెలుగులోకి వస్తాయని తద్వారా వారి భవిష్యత్తు బంగారు బాట అయ్యే అవకాశం ఉంద ని బి శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,యువత,పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయంలో జాతీయ జెండాల విక్రయం




కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రములోని తపాలా కార్యాలయంలో పంద్రాగస్ట్ సందర్భంగా జాతీయ జెండాల విక్రయం జరుగుతుందని తపాలా మేనేజర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా రూ.25కే జాతీయ జెండాను విక్రయిస్తున్నట్లు తపాలాశాఖ కుల్కచర్ల సహాయ పర్య వేక్షకులు కొత్త వెంకట్ తెలిపారు.జెండాల విక్రయం కోసం మండల కేంద్రంలోని పోస్టాఫీసులో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు సూచించారు.అదేవిధంగా మీ దగ్గరలో ఉన్న సబ్ పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులలో కూడా జాతీయ జెండాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూర్ వెంకటేష్,తపాలా కార్యాలయ సిబ్బంది పోస్ట్ మ్యాన్ సురేష్,వేణు,భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,రాఘవేందర్,ఆంజనేయులు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా విదేశాల్లో రేవంత్ పర్యటన



కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా విదేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. అమెరికా పర్యటన ముగిసి దక్షిణ కొరియాకు సీఎం రేవంత్ బృందం వెళ్లిందని చెప్పారు.ఇప్పటివరకు రూ.31,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ముందుకొచ్చాయని అన్నారు. ఐటీ, ఫార్మా, ఏఐ కంపెనీలతోపాటు మరికొన్ని కంపెనీలు ఇన్వెస్ట్ చేయడానికి అగీకరించాయని చెప్పారు. 8 నెలల్లో రెండు సార్లు విదేశీ పర్యటనలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.గత బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు అందరికీ తెలుసునని చెప్పారు. చెప్పినట్టుగా సీఎం రేవంత్ రైతు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. అయితే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ విదేశీ పర్యటనపై కూడా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తప్పులు చేస్తే నిలదీయండి కానీ బురద జల్లవద్దని హితవు పలికారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో పదేళ్లు కుటుంబ పాలన సాగిందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. వారే అన్ని పదవులు పొందారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనని తెలిపారు. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియాను పెంచి పోషిస్తున్నారని విమర్శలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ బంధువులైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వస్తే స్వాగతిస్తామని అన్నారు. తప్పుడు ప్రచారాలను మానుకోవాలని సూచించారు. పదేళ్లు చేయనిది.. 8 నెలల్లోనే చేయాలని ప్రశ్నించారు. కొంత సమయం ఇస్తే అన్ని పూర్తి చేస్తామని వివరించారు. కాళేశ్వరం, సుంకిశాల కూలడానికి తామే కారణం కాదని .. సుంకిశాల తప్పిదం బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలు 8 మంది ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కూడా 8 మంది ఉన్నారని అందరు కలిసి కేంద్రం నుంచి తెలంగాణకు అభివృద్ధి కోసం నిధులను తెస్తారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే నా లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే నా ముందున్న లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా పని పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం బల్మూర్ మండలం గట్టుతుమ్మెన్ గేట్ వద్ద ఉన్న రామన్ పాడు పంప్ హౌస్ స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ లో భాగంగానే రామన్ పాడ్ పంప్ హౌస్ నుంచి బల్మూరు మండలంలోని గట్టుతుమ్మెన్ గేట్ వద్ద నుండి చెన్నారం, విరాం రామాజిపల్లి, కొండనాగుల గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వంగా ప్రజలకు సుభిక్షమైన పాలన అందించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు బల్మూరు మండలంలో పురాతన దేవాలయాన్ని సందర్శించి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తారని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మోటార్ పనితీరు పరిశీలించారు చిన్నచిన్న సాంకేతిక లోపాలను అందించిన సరిచేసి వారం రోజుల్లో పై గ్రామాల రైతులకు సాగునీరు విడుదల చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి.ఈ హేమలత, మిషన్ భగీరథ అధికారి బలరాం, మధుబాబు, బల్మూర్ మండల అధ్యక్షులు మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణమ్మ,జిల్లా ఓబిసి చైర్మన్ గిరివర్ధన్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీపతి రావు,సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు మాశన్న,కాశన్న యాదవ్, అంతటి మల్లేష్,మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, భూచన్న ,రామస్వామి గౌడ్,మాజీ సింగల్ చైర్మన్ చంద్రమోహన్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో హార్ ఘ ర్ తిరంగా

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూర్ మండల కేంద్రంలో బీజేవైఎం రాష్ట్ర యువమోర్చా పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం ఆత్మకూరు మండలం అధ్యక్షులు ఫైళ్ళ ప్రశాంత్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మరియు మహాత్మా గాంధీ విగ్రహాన్ని శు భ్రం చేసి వారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ , కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ ,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మధు బీజేవైఎం కార్యదర్శి వనం మధు బీజేవైఎం అధికార ప్రతినిధి పొన్నగని సూర్య ప్రకాష్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య మండల నాయకులు పరకాల రాంబాబు ,యాస వెంకటరెడ్డి , గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు

భారత్ మాతాకీ జై ?

## ఐఐటి లో సీటు సాధించిన విద్యార్థి ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం

గురుదేవ్ విద్యాలయం పూర్వ విద్యార్థి . గోపినాథ్, తండ్రి అజిత్. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీ సిటీ చిత్తూరు ఐఐటి లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులకు మరియు విద్యార్థికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానాచార్యులు,అకడమిక్ కోఆర్డినేటర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు హాజరైనారు.ప్రధానాచార్యులు మాట్లాడుతూ ప్రతిభా పాటవాలు కేవలం ఏ ఒక్కరికి మాత్రమే సొంతం కావని కష్టపడి,లక్ష్యసాధనకై ప్రయత్నిస్తే విజయం ఎప్పుడూ మనతోనే ఉంటుందనడానికి ఈ విద్యార్థి యే ఒక ఉదాహరణ అని తెలియజేస్తూ వారి తల్లిదండ్రుల శ్రమకు చక్కని ఫలితం దక్కిందని,భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు.ఈ విద్యాసంవత్సరంలో మన విద్యార్థులు సాధించిన విజయాలను అందరూ స్ఫూర్తిగా భావించాలని,కృషి,దీక్ష , పట్టుదలతో ప్రయత్నిస్తే ప్రతీదీ సాధ్యమేనని తెలియజేశారు.

## లేబర్ కార్డుల పేరుతో అక్రమ వసూల్లు చేస్తే ఊరుకునేది లేదు

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 12/08



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో లేబర్ కార్డుల పేరుతో అక్రమ వసూలు చేస్తే ఊరుకునేది లేదని బిజెపి నాయకులు హెచ్చరించారు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ శాయంపేట మండలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడే లేబర్ కార్డులను లేబర్ కార్డు జారీ కావడానికి అయ్యే రుసుము కంటే ఎక్కువ రూపాయలు వసూలు చేస్తున్నారు అదేవిధంగా లేబర్ కార్డు లబ్ధిదారుల కుటుంబంలో ప్రసవం కానీ, మరణం గాని సంభవించిన ఇన్సూరెన్స్ క్లైమ్ చేపిస్తామని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాల వారి దగ్గర లేబర్ కార్డు ద్వారా ఇన్సూరెన్స్ అయి వచ్చిన డబ్బుల లో సగం వాటాగా వసూలు చేస్తున్నారని దీనికి ఏఎల్ఓ కార్యాలయంలోని అధికారులు కూడా సహకరిస్తున్నారని ఆయన అన్నాడు ఇలాంటి సంఘటనలు ఇంకోసారి పునర్వృతం కాకుండా ఉండాలి అంటే ఏ ఎల్ ఓ కార్యాలయానికి సంబంధించిన ఉన్నత అధికారులు దర్యాప్తు చేసి ఇలాంటి వసూళ్లను చేసిన వ్యక్తులు మరియు వీరికి సహకరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మాజీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు బాసాని విద్యాసాగర్ ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు అనుమండ్ల రమేష్ బూత్ అధ్యక్షుడు మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలిసీపీఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జునసాగర్ నియోజకవర్గం// నల్లగొండ జిల్లా//



ఇటీవల వరుస వర్షాలతో గ్రామాలు అన్నీ చిత్తడిగా మారాయని.. దీంతో దోమలు విజృంభించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని,, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రజల ను కోరారు. సోమవారం నిడమనూరులోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన లో పారిశు ధ్యం అస్తవ్యస్తం గా తయారైందని వారన్నారు. వరుస వర్షాలతో గ్రామాలలో వీధులు మురికి కాలువలు చిత్తడిగా మారి విష జ్వరాలు విజృంభించాయి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంటిలో ఇద్దరు ముగ్గురు చొప్పున జ్వర పీడితులై ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్, వంటి విష జ్వరాలు ఎక్కువై చిన్న పెద్ద తేడా లేకుండా ఆస్పత్రుల పాలవుతున్నారని వారన్నారు. సీజనల్ వ్యాధుల వల్ల రక్తంలో రక్త కణాల సంఖ్య తగ్గిపోతుందని,ఆస్పత్రులకు వెళ్తే టెస్టుల పేరుతో వైద్యానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని వారు అన్నారు.సామాన్య ప్రజలు సరైన వైద్యం పొందలేక అప్పుల పాలు అవుతున్నారని వారన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వాహణకు నిధులు లేవని గ్రామ ప్రత్యేక అధికారులు చేతులెత్తేస్తున్నారని వారన్నారు. ప్రతి గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా వహించాలని ప్రజలను చైతన్యం చేస్తూ.. మెడికల్ క్యాంపు లో నిర్వహించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. విష జ్వరాల వ్యాప్తి దృష్ట్యా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలలో పారిశు ధ్యానికి పెద్ద పీట వేసి, మురికి కాలువలు శుభ్రం చేయించి, బ్లీచింగ్,దోమల మందులను పిచికారి చేయాలని వారు కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నారని,రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు పురుగుమందులను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని వారి కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,పార్టీ మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య,మలికంటి చంద్రశేఖర్, పాలోజు సుదర్శన్, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, మెరుగు రాములు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జునసాగర్// నియోజకవర్గం// నల్లగొండ జిల్లా






కేరళ రాష్ట్రంలోని వాయనాడు ప్రాంతంలో వచ్చిన వరదల వల్ల తీవ్రంగా ప్రాణ,ఆస్తి నష్టం సంబవించిందని,సీపీఎం జిల్లా కమిటీ శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ తెలిపారు.వరద బాధితుల సహాయార్థం సిపిఎం నిడమనూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించడం జరిగింది. మండలంలోని దుకాణదారులు,పౌరుల వద్ద నుండి విరాళాలు సేకరించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆధ్వర్యంలో విరాళాలను లెక్కించి, ఆ మొత్తాన్ని..రూ.13786/- లను పార్టీ జిల్లా కేంద్రానికి పంపించి, అక్కడి నుండి జిల్లావ్యాప్తంగా సేకరించిన మొత్తాన్ని కేరళ సీఎం సహాయ నిధికి పంపించనునట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, మెరుగు రాములు,తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పై విమర్శలు మానుకుంటే మంచిది

బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 12/08



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కేంద్రంలో సెంటర్ కూడలిలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు ఈ సందర్భంగా మైలారం మాజీ సర్పంచ్ అరకిల ప్రసాద్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పది నెలల కాలంలో అభివృద్ధికి ఆరు గ్యారంటీల పథకాలకు ఆమడ దూరంలో ఉందని ఎద్దేవా చేశారు ఇప్పటివరకు మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు కళ్యాణ లక్ష్మి తులం బంగారం అదేవిధంగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు ఎంతమందికి రుణమాఫీ చేశారో చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని తమ దృష్టికి తీసుకు వచ్చారని ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీలు పథకం పూర్తిగా విఫలమైందని తెలిపారు పది సంవత్సరాల కాలంలో దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత కేసిఆర్ ది అని భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి సాధించిన ఘనత మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి దక్కుతుందని ఇకనైనా మాజీ ఎమ్మెల్యే పై విమర్శలు మానుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్మల శివ శాంపేట గ్రామ అధ్యక్షుడు రాజ రాజేందర్ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఐఈడీ బాంబు పేలి ఆదివాసీ మహిళ మృతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సరిహద్దులోని ఛత్తీస్గఢ్ ఎస్ కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధి దుబ్బమార్క వద్ద నక్సలైట్లు అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఓ ఆదివాసీ మహిళ మృతి చెందింది. కవాసి సుక్కీ అనే ఆదివాసీ మహిళా రోజు మాదిరిగానే తన పశువులను మేపడానికి తన గ్రామం నుంచి, బయటకు వచ్చిన కొద్ది సేపటికే ఐఈడిపై కాలు వేయడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనపై కిష్టారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు...

### కీ.శే.అయిత సారంగపాణి (66) గారి చూపు సజీవం..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం నివాసి అయిన అయిత సారంగపాణి (66)గారు 12.08.24 రోజు ఆకస్మికంగా మృతిచెందడం జరిగింది. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గ్రైపల్లి వెంకటేశ్వర్లు మరియు డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్) నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్ వి పి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి పి ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య శోభారాణి , కుమారుడు కోడలు అయిత సాయి శంకర్ -స్పందన లకు, కూతురు అల్లుడు నూక స్వాతి-శ్రీధర్ గార్లకు , సహకరించిన డీలర్ గ్రైపల్లి వెంకటేశ్వర్లు,డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ గార్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,, జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న

## ప్రైవేట్ పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలి

### ఏఐ ఎస్ ఎఫ్,టిఆర్ వి ఎస్పీ,విజెఎస్,



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లాలోని పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యొక్క పాఠశాలల బస్సులు ప్రభుత్వా నిబంధనలకు లోబడి నడవాల్సి ఉన్న, అవేమీ పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా నడిపిస్తున్నారని సోమవారం ఆర్టిఏ ఆఫీసులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి కి ఐఏఎస్ ఎఫ్, టిఆర్ వి ఎస్పీ , విజె ఎస్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఓవర్ లోడింగ్ తో నడుస్తున్నాయని, పైపైన రంగులతో ఫిట్నెస్ లేని బస్సులను నడిపిస్తున్నారని, పైకి ఎక్స్ప్రెస్ రంగ్ తో ఉన్న బస్సు ను ఒక ప్రైవేట్ పాఠశాల పేరు మీద నడుస్తుంది అన్నారు. కొన్ని బస్సులకు క్వాలిఫైడ్ కానీ డ్రైవర్లను నియమిస్తూ, కేర్ టేకర్లను నియమించుకోకుండా బస్సులు నడుస్తా ఉన్నాయన్నారు, జిల్లావ్యాప్తంగా ఇంకా కొన్ని ప్రైవేట్ పాఠశాల బస్సులకు ఫిట్నెస్ చేయించాల్సి ఉందని, వారందరూ కూడా ఫిట్నెస్ చేయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వారి దృష్టికి వచ్చినటువంటి జిల్లాలోని కొన్ని పాఠశాల బస్సులు ఒక పాఠశాల పేరు మీద నమోదయి ఉండి వేరొక పాఠశాలకు నడిపిస్తున్నారన్నారు.. అట్లాంటి పాఠశాల బస్సుల నెంబర్లతో సహా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ గౌడ్ , టి ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్ గౌడ్,వి జె ఎస్ జిల్లా అధ్యక్షుడు బొమ్మగానే వినయ్ గౌడ్, కేశ గాని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో న్యాయవాదికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్



రాయికల్ పట్టణంలోని ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఇటీవల ఎస్సి ఎస్టీ అట్రాసిటీ ,మానిటారింగ్ విజిలెన్స్ కమిటీ జిల్లా సభ్యులుగా ఎంపికైన న్యాయవాది అల్లే పురుషోత్తం కు ప్రజా చైతన్య వేదిక సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానం చేశారు దళిత ఆదివాసీ వర్గాలకు ఉన్నతమైన సేవలు చెయ్యాలని ఇట్టి సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ కమిటీ గన్నే రాజరెడ్డి శాలువాతో సన్మానించి అన్నారు ఈ కార్యక్రమంలో చింతకుంట సాయికుమార్ పడాల రమేష్ కాసావేనీ మహేష్ ,ఇమ్మడి విజయ్ ,కొండ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని శ్రీ వాణి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయురాలు మైనేని పద్మజ అన్నారు. సోమవారం విద్యానికేతన్ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా రహదారుల ప్రక్కన సుమారు 50మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి విద్యానికేతన్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ ఉద్యోగుల ఆద్వర్యంలో హర్ ఘర్ తిరంగ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్...



మండలంలోని తపాలా శాఖ ఆద్వర్యంలో భారతదేశ ప్రదాని నరెంద్ర మోడి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ నినాదంతో బైక్లపై ర్యాలి నిర్వహించారు. అనంతరం తపాలా సమాజ అభివృద్ధి కార్యక్రమంపై తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రజలలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ సబ్ ఫోస్ట్ మాస్టర్లు ఎన్.నర్సింహ్మాచారి, బి. అంకులయ్య, ఎంఓలు బొడ్డుపల్లి నర్సింహ్మ, జి.శ్రీకాంత్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లుఈశ్వర్, రాజు, నీలయ్య, యాదగిరిరెడ్డి, రవీంద్రాచారి, జానీమియా, విజయలక్ష్మి. సందీప్, ఈడీఎంసీలు శ్రీకాంత్, వినోద్, మదుసూదన్, రామలింగయ్య, నగేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాల లో నూతన స్కూల్ మేనేజిమెంట్, డెవలపమెంట్ కమిటీ ఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ఇల్లందకుంట మండలం టేకుర్తి ఆదర్శ పాఠశాలలో 9వ.10వ తరగతుల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని సోమవారం రోజున నిర్వహించి.నూతన ఎస్ఎండిసి ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ .కె.శ్రీధర్ బాబు. ఒక ప్రకటన లో తెలియజేశారు కమిటీ చైర్మన్ గా కె.శ్రీధర్ బాబు కమిటీ సభ్యులు గా మండల విద్యాధికారి.కె.శ్రీనివాస్ రెడ్డి.కె.సంధ్యా రాణి,పి.తిరుపతి రెడ్డి, కె.భాగ్యలక్ష్మి, ఎస్కె.అమీన్ షరీఫ్,టి.రమేష్,కె.రాజు,ఎం.రాజు,ఎండ్.అఫ్జల్,ఎన్.మమత. తో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల అభివృద్ధి అంశాల పై మరియు ఎకనామిక్స్ బోధించడానికి హెచ్ బి టీ నియామకం గురించి చర్చించినట్లు కమిటీ చైర్మన్, మరియు సభ్యులు తెలియజేశారు.

## కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమం కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది ప్రజలు మృత్యువాత పడ్డారు, వేలాదిమంది నిరాశ్రయులు అయిన బాధితులకు అండగా నిలవాలని ఏ ఐ వై ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల కమిటి ఆధ్వర్యంలో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్,సీపీఐ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రానికి చేయూతగా 5వేల కోట్లను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడ ఆకస్మిక విపత్తులు సంభవించినా ప్రజలంతా ఐక్యమత్యంతో సహాయసహకారాలు అందిచాల్సిన బాధ్యత పౌరులపై ఉంటుందని వారు ఉద్ఘటించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యలను వేగవంతం చేసుకోవడానికి పటిష్ట అధికార యంత్రాంగాన్ని తయారుచేయాలని వారు అన్నారు. అదేవిధంగా విపత్తులను ముందుగానే పసిగట్టడానికి మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నయీమ్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుద్దాల సాయికుమార్,మేడి దేవేందర్ మహిళా సమాఖ్య నాయకురాలు గుర్రం రాజమణి,సిపిఐ నాయకులు బొబ్బాల లాల్ రెడ్డి,కలువల నర్సయ్య,పంజాల వెంకటేష్ ఇంజమీరి నర్సింహ్మతదితరులు పాల్గొన్నారు.

## ఈగా దయాకర్ గుప్త కు సేవా వైభవ రత్నఅవార్డు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట



సూర్యాపేటకు చెందిన ఆధ్యాత్మిక సామాజిక సేవకులు ఈగ దయాకర్ గుప్తాకు సేవ వైభవరత్న అవార్డు వరించింది. వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి ప్రతి సంవత్సరం హైదరాబాద్ కు చెందిన శ్రీ లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో అవార్డులు ప్రధానం చేస్తుంటారు. ఆదివారం హరిహర కళ భవన్, సికింద్రాబాద్ లో సూర్యాపేట కు చెందిన ఈగా దయాకర్ గుప్త అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లలితా కళా సమితి, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేసినట్లు తెలిపారు, రెండు తెలుగు రాష్ట్రము ల తో పాటు పలు రాష్ట్రములలో ఆధ్యాత్మిక, సామజిక సేవలు అందించిన సుమారు 120 మందికి సేవా వైభవ రత్న అవార్డులను ప్రధానం చేసి స్వర్ణ కంకణం, మెమెంటో, అవార్డు సర్టిఫికెట్, మెడల్, శాలువా తో సత్కరించి నట్టు తెలిపారు. నా సామజిక సేవను గుర్తించి సేవా వైభవ రత్న అవార్డు ప్రధానం చేసినందుకు శ్రీ లలితా కళా సమాఖ్య వారికి ధన్యవాదములు తెలిపారు, ఈ అవార్డు పొందినందుకు సమాజానికి ఇంకా సేవ చేసే భాధ్యత పెరిగిందని తెలిపారు.



# న్యూస్ పేపర్ లో వేసే అటుకులు తినొద్దు

**హెూటల్ యజమానులకు ప్లేట్స్,చెంచాల పంపిణీ**

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




భూపతిపూర్ గ్రామంలో వివిధ హెూటల్స్ నందు చాలామంది ప్రజలు అల్పాహారంలో భాగంగా పచ్చి అటుకులు ఎక్కువగా తింటూ ఉంటారు. అల్పాహారంగా తీసుకునే అటుకులని న్యూస్ పేపర్ లో వేసి ఇస్తారు. న్యూస్ పేపర్ నందు ఉండే అక్షరాలను వివిధ రసాయనాలతో ముద్రిస్తారు. పచ్చి అటుకులను న్యూస్ పేపర్లో వేసి హెూటల్స్ వారు వేసి ఇవ్వడం వలన రసాయనాలు పచ్చి అటుకుల ద్వారా శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి దారితీస్తుంది. అనే విషయాన్ని గమనించి స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య హెూటల్ యజమానులను కలిసి అటుకులను పేపర్లో పెట్టడం వల్ల జరుగుతున్న నష్టాన్ని చెప్పి స్టీల్ ప్లేట్ లో అటుకులు పెట్టే విధంగా ప్రోత్సహించడానికి ప్రతి హెూటల్ యజమానికి ప్రధానోపాధ్యాయురాలు యు. వి రమణి,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి మహేశ్వరరావు, నాయకులు గుర్రం మహేందర్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య స్టీల్ ప్లేట్స్, చెంచాలు అందించారు. ప్రధానోపాధ్యాయురాలు రమణి మాట్లాడుతూ.. ఈకో ఫ్రెండ్లీ, ప్రకృతి సంరక్షణలో భాగంగా ప్లేట్స్,చెంచాలు అందజేసిన బొల్లె చిన్నయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్,మహేష్, రాజగోపాల్,కమరుద్దీన్, భవాని, పుష్పలత, శైలజ,వేణుగోపాల్ పాల్గొన్నారు.

# కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

**ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఆగస్టు /12**




జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5%ూ% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు. వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డిఎస్పీ తిరుపతి రావు,రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీను కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం,

## నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్



కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన పసలాడి శ్రీను గొంతు క్యాన్సర్ తో కొంతకాలంగా బాధపడుతూ ఇటీవల మరణించగా మృతుడు శీను భార్య కవిత, కుమార్తె అనూష లను సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు...వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువుల ను అందజేశారు.. ఈ సందర్భంగా మండల నాయకులు దామర కొండ ప్రవీణ్, తరాల సంపత్,మాట్లాడుతూ ఏ కుటుంబాలైె నా సరే ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే వారి ఇంటికి చేరుకొని ఆ యొక్క కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనమని అన్నారు. ఇలాఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. బాణాల నాగరాజు,పాయిరాల ప్రభాకర్ మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలు అంతా ఇంతా కావని ప్రతి ఒక్కరూ తన వాళ్లే అనుకొని అన్నా ఫలానా కుటుంబానికి మీ సేవలు అవసరమని తెలిపిన వెంటనే వారి వద్దకు చేరుకొని వారి నుండి సహాయాన్ని పలు రకాలుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నందుకు మీకు ఎంతగానో కృతజ్ఞతలమని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ నా పై చూపిస్తున్న ఆధార అభిమానాలకు సంతోషిస్తూ మీ గ్రామానికి నా సేవలు అందేలా మీరందరూ మీలో ఒక్కడిగా నన్ను కలుపుకొని మీ చల్లని చూపు నాపై ఉన్నంతకాలం నా నుంచి అందించే ఈ సేవలను ఎల్లవేళలా అందిస్తానని ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి ఉంటానని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్,ఆశిష్ తేజ, దండు శ్రీను,శీలం శ్రీనివాస్ అమ్మరాజు రాజు,కొంగర రామ్మూర్తి, బంటు పార్థు,ఏనుగు రవీందర్ రెడ్డి,సుధాకర్, కొంగర స్వర్ణలత టి సుమ సప్పురి విజయలక్ష్మి బోజోగు కలమ్మ,రావుల కలమ్మ, అంగోతు నీలా, సుగుణమ్మ,కొనకటి పద్మ,స్వప్న,కొనకటి రజిత,జయమ్మ తదితరులు పాల్గొన్నారు...

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000/- ఇవ్వాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఎల్లప్పుడూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తరపున సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల ఒక్కరోజు సమ్మె శిబిరాన్ని ఆమె ప్రారంభించి, వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీ ఓ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వినతి పత్రాన్ని పరిశీలించి, సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతానని పంచాయతీ కార్మికులకు హామీ ఇచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ ఐదు ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తూ వారి శ్రమ దోచుకుంటున్నారని అన్నారు. ఈరోజు మన గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే పంచాయితీ కార్మికుల శ్రమ కీలకమని, 9 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి జీతాలు పెండింగులో ఉన్నాయని, అనేకసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వేతనాలు సకాలంలో వేయడం లేదని అన్నారు. అనేక సంవత్సరాలుగా తమను పర్మినెంట్ చేయాలని, పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, అర్హులైన వారిని కార్యదర్శులుగా నియమించాలని, జీవో 51ని సవరించాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు 10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అందరికీ పిఎఫ్ ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ఇవ్వాలని ధహన సంస్కారాలకు 30,000 రూపాయలు ఇవ్వాలని వయసు మీరిందనే పేరుతో ఉద్యోగాలను తొలగించవద్దని డిమాండ్ చేశారు గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల ను అనేక భ్రమలు పెట్టిందని అన్నారు. సమ్మె చేస్తున్నప్పుడు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు టెంట్ దగ్గరకు వచ్చి అనేక హామీలు ఇచ్చారని, కానీ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు వారి డిమాండ్లను నెరవేర్చలేదని, కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ లను నెరవేర్చాలని లేనియెడల భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి నరేష్, కన్నయ్య, వెంకటేష్, భవాని, రేవతి, జానకి, కారం.వెంకటేష్ , ప్రసాద్, నగేష్, జపంన్న, తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ పాండ్ పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు

12న నామినేషన్ ప్రక్రియ,దరఖాస్తుల పరిశీలన

13న ఎన్నికల గుర్తుల కేటాయింపు

14న స్కూల్ లీడర్,క్లాస్ లీడర్ ఎన్నికలు

కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

విద్యార్థులలో ఎన్నికల మీద అవగాహన కల్పించడానికి జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో నమూనా ఎన్నికలలో భాగంగా సోమవారం విద్యార్థుల నుండి నామినేషన్ పత్రాలు స్వీకరించామని పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు.. ఇందులో భాగంగా నామినేషన్లు దాఖలు చేయడం,బ్యాలెట్ పేపరు ద్వారా ఓటు వేయడం,ఓట్ల లెక్కింపు,ఎన్నికల్లో గెలుపొందే విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించామని అన్నారు.. ఎన్నికల్లో సూల్ లీడర్, క్లాస్ లీడర్ కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నామని, ఎన్నికల పోటీచేసే అభ్యర్థుల నుండి సోమవారం నామినేషన్ పత్రాలు స్వీకరించామని,వాటిని పరిశీలన చేసి 13 న ఎన్నికల గుర్తులు కేటాయిస్తామని, తరగతి గదులలో అభ్యర్థుల ప్రచారం ఉంటుందాని అన్నారు.. ఎన్నికల్లో పనిచేసే ఎన్నికల అధికారులుగా, పోలీసులుగా,వైద్య సిబ్బందిగా ఆగస్టు14న విద్యార్థులు వ్యవహరించనున్నారని అన్నారు..ఎన్నికలు ఆగస్టు14న కాగా స్కూల్ లీడర్, క్లాస్ లీడర్ గా ఎన్నికైన విద్యార్థులు ఆగస్టు 15న ప్రమాణ స్వీకారం ఉంటుందని,వారికి బాడ్జ్ లు అందిస్తామని పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నడిపెల్లి శ్రీనివాస్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం



చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి అరుదైన గౌరవం

కుల్కచర్ల మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావుఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలోనే అత్యధికంగా ఎంపీగా నాకు నాలుగు వేల మెజార్టీ ఇచ్చిన మండల కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా మండల పరిధిలో ఎంపీ ఎన్నికల్లో ఏ విధంగా అయితే కష్టపడ్డారో అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి ప్రతి గ్రామంలో సర్పంచులను గెలిపించుకోవాలని అన్నారు. కార్యకర్తలకు ఏ అవసరం ఉన్న నేనున్నానని భరోసానివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిట్ట పరమేశ్వర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్, చౌడపూర్ మండల అధ్యక్షులు సిహెచ్ బంధ్యయ్య,మండల ప్రధాన కార్యదర్శులు సిహెచ్ హనుమంతు,మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు గుడాల వెంకటేష్,పాశం నరసింహారెడ్డి,సిహెచ్ చంద్రలింగం, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,ఓబిసి మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్, మైనార్టీ మోర్చ మండల అధ్యక్షులు రజాక్ పాషా,గిరిజన మోర్ష మండల అధ్యక్షులు మహేష్ నాయక్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వార్ల ప్రవీణ్,వీరరెడ్డి,మోనాచారి,తిర్మలాపూర్ వెంకటయ్య గౌడ్,మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, మండల ఉపాధ్యక్షులు చాగంటి నర్సింలు,పెరమళ్ళ వెంకటేష్,జుట్టు వెంకటరెడ్డి,మండల కార్యదర్శులు కొండ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల పట్టణంలో హర్ ఘర్ తీరంగా యాత్ర



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర ఆధ్వర్యంలో ఈరోజు చౌటుప్పల పట్టణ కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మహిళా కార్యకర్తలచే బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ బైక్ ర్యాలీ వలిగొండ చౌరస్తా నుండి ప్రారంభమై బస్ స్టేషన్ వరకు బస్ స్టేషన్ నుండి గాంధీ పార్క్ లోని గాంధీ బొమ్మ వరకు నిర్వహించడం జరిగింది అనంతరం గాంధీ బొమ్మకు పూలమాలతో అలంకరించడం జరిగింది యాత్ర వల్ల దేశ ప్రజలలో సమైక్యత పెంపొందుతుందని దేశ ప్రజలందరికీ భారతీయత యొక్క గొప్పతనాన్ని తెలియజేసే ఉద్దేశంతో ఈనెల 15 వరకు ఈ యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవెల్లి స్వప్న, గొడుగు విజయలక్ష్మి చౌటుప్పల మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి లక్కాకుల మాధవి రంగ రేఖ నూనె మాధవి ప్రధాన కార్యదర్శి బూరుగురాని రమణ గోని దీపిక తడక సురేఖ కడారి కల్పన గోశిక నీరజ బూరుగులాస మందుల లక్ష్మీ చింతకింది కీర్తి రమ్య మౌనిక సునీత తదితరులు పాల్గొన్నారు

# అఖిలభారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల నూతన కమిటీ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల నూతన కార్యవర్గం అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ యాదవ సంఘం సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్ ఈద్దుల మస్తాన్ యాదవ్ ఎర్రసానిసతీష్ యాదవ్ దేశబోయిన యాదయ్య యాదవ్ గుండెబోయిన ఇస్తారి యాదవ్ గుండెబోయిన సత్యనారాయణ యాదవ్ ప్రధాన కార్యదర్శిలు గంగబోయిన వెంకటేశ్ యాదవ్ మార్గం నరసింహ యాదవ్ కార్యదర్శి ఎర్రగోని శ్రీనివాస్ యాదవ్ దంటిక శంకర్ యాదవ్ రేఖ పాపయ్య యాదవ్ మండే మల్లేష్ యాదవ్ పాక రమేష్ యాదవ్ ఎర్రగోని బాలమల్లు యాదవ్ కోశాధికారి బక్కతట్ల యాదగిరి యాదవ్ కార్యవర్గ సభ్యులు బోయిని యాదయ్య యాదవ్ తోటకూరి శ్రీశైలం యాదవ్ యముదాల మల్లేష్ యాదవ్ నల్ల బాలరాజు యాదవ్ భూతం అంజయ్య యాదవ్ గుడ్డేటి నరసింహ యాదవ్ నూనె వెంకటేష్ యాదవ్ గోపన బోయిన అనిల్ యాదవ్ సిరగోని రాజ్ కుమార్ యాదవ్ ఆవుల శంకర్ యాదవ్ జాల అంజయ్య యాదవ్ పాక వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థి మృతి బాధాకరం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి కుంజ దీపక్ ప్రమాదంలో మరణించడం బాధాకరమని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ గౌరవాధ్యక్షులు కొమరం దామోదరావు అన్నారు. ఉపాధ్యాయుల బాధ్యతరాహిత్యం, నిర్లక్ష్య వైఖరి వల్ల ఒక నిండు జీవితం బలైపోయిందని, విద్యార్థులు కూడా కనీస ఆలోచన లేకుండా బైటికి వెళ్ళి పోవడం,తమ ప్రాణాల మీదికి తెచ్చుకోవడం,నిండు నూరేళ్ళ జీవితం ఇలా అర్ధం తంగా ముగిసిపోయి, తల్లితండ్రుల క్షోభ ,దుఃఖః ఎవరూ తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు..దీనిపై సమగ్ర విచారణ జరపపటమేకాదు, విద్యార్దులపాఠ్యాంశంలో భోధన ఇదొక భాగంగా చేర్చాలి.అనేక సంఘటనలు వారికి వివరిస్తూ,అప్రమత్తం చేయాలి.ప్రభుత్వం, ఆకుటుంబాన్ని ఆర్దికంగా అందుకోవటమే కాకుండా మానసికంగా,వారికి ధైర్యం నింపాలని దామోదర రావు, పత్రికా ముఖంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## రైల్వే కార్మికుల ఆందోళన.

### ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్, సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ పిలుపుమేరకు ఈరోజు జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు వారి యొక్క ప్రధాన డిమాండ్ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోవిడ్ కాలంలో ఇవ్వాల్సిన పద్దెనిమిది నెలల డిఏ బకాయిలు చెల్లించాలని వెంటనే ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని మజ్దూర్ యూనియన్ కార్మికుల ఆందోళన చేపట్టారు ఇందులో నాయకులు జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ వి. రాజయ్య ,వైస్ చైర్మన్ జి, స్వప్న బ్రాంచ్‌యూత్ కన్వీనర్ పి కుమార్ స్వామి లతోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

### వలిగొండ ఆగస్టు 12. ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో సోమవారం.. ఓ వ్యవసాయ బావి వద్ద డంపు చేసిన 92 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు.ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ గౌస్ , సివిల్ సప్లై డీ టీ బాలమని హెడ్ కానిస్టేబుల్ నరసింహారెడ్డి పాల్గొన్నారు సివిల్ సప్లై డిటి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వలిగొండ ఎస్సై డి. మహేందర్ తెలిపారు



## మ్యాజిక్ బస్సు సేవలు అమోఘం

### కుల్కచర్ల ఎస్ఐ.అవినాష్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ టాటా వారి ఆర్థిక సహకారంతో టాటా వికారాబాద్ జిల్లా ఆఫీసులో వికారాబాద్ టాటా టీం కులకచర్ల ఎస్సై అవినాష్ రెడ్డిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యాజిక్ బస్సు అందిస్తున్నటువంటి సేవలను లైఫ్ స్కిల్స్,న్యూమరసి లిట్రసి సెషన్స్ ద్వారా పిల్లలను చదువు పట్ల పూర్తి శ్రద్ధను కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులను వారి లక్ష్యసాధనకు తోడ్పాటు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.మీయొక్క సంస్థ మారుమూల ప్రాంతాలలో బీద పిల్లలకు గవర్నమెంట్ స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యాలను పిల్లలకు ఉపయోగిస్తూ వారి జీవిత లక్ష్యాలను సన్మార్గంలో నడిపించడానికి మీ వంతు తోడ్పాటున అందిస్తున్నందుకు మీకు సహకరిస్తున్నటువంటి టాటా ఫౌండేషన్ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు అన్నారు.ముఖ్యంగా బాల్య వివాహాలు,అంటరానితనం అమ్మాయిలను చిన్నచూపు చూడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి మాకు సహకరిస్తున్నందుకు మా పోలీస్ శాఖ తరపున మీకు ఎప్పుడు వెన్నంటే ఉండి మా కమ్యూనిటీ మీటింగ్లోకి కూడా మేము పాల్గొనే అవకాశం కల్పిస్తామని ఎస్ఐ తెలియజేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## టీ వై జె ఎఫ్ నారాయణఖేడ్ నియోజకవర్గ

### జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం



ప్రజా గొంతుక న్యూస్
కంగ్టీ మండల ప్రతినిధి ఆగస్ట్ 12

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం టి వై జె ఎఫ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం సోమవారం నారాయణఖేడ్ లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి టీ వై జె ఎఫ్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చాపల సత్యం హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకి అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలను తెలియజేశారు జర్నలిస్టులకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే యూనియన్ దృష్టికి తీసుకురావాలని అన్నారు జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గ జర్నలిస్టులు ఆయనకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు

## డిండి ఎతిపోతల పథకం డీపీఆర్ వెంటనే ఆమోదిరేచాలి




ప్రజా గొంతుక/మర్రిగూడ: మర్రిగూడ మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో దామెర లక్ష్మీ అధ్యక్షతన సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో చామ పీడిత ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించి డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు. 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజుల్లో 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టముక్కల, చింతపల్లి, లక్ష్మణాపురం, శివన్న గూడెం రిజర్వాయర్ నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు, దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వ నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగినా కీలకమైన డిపిఆర్ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్లు కాలువను తవ్వి పనులను సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీరమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేయాలని అని, ఈ రిజర్వాయర్లకు కాలువలు పూర్తి చేస్తే దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, కాగు లింగయ్య, కాగు ఎల్లయ్య, బొల్లంపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మామని కొట్టి చంపినా అల్లుడు

**అత్తను కూడా సృహ కోల్పోయేలా కొట్టిన అల్లుడు**

**నీలాద్రిపేట లో ఆస్తి కోసం జరిగిన ఘటన**

**ఉన్న ఎకరం 20 గుంటలు ఇవ్వలేదు అని హత్య**



మంగపేట //ప్రజా గొంతుక ప్రతినిధి //ఆగష్టు (12) :



ములుగు జిల్లా మంగపేట మండలం నీలాద్రిపేటకు చెందిన గొర్రె నర్సయ్య కూతురు స్వప్నను అదే గ్రామానికి చెందిన గాందెర్ల మల్లేష్ 20 సంవత్సరాల క్రితం వివాహం చేసుకోగా కట్నం కింద నర్సయ్య మల్లేష్ కు ఎకరం 20 గుంటల భూమిని ఇచ్చినట్లు గ్రామస్థులు అన్నారు.ఈ క్రమంలో 3 సంవత్సరాల క్రితం మల్లేష్ వివాహేతర సంబంధం పెట్టుకుని ఆమెతోనే సహజీవనం గడుపుతూ భార్య స్వప్న సుమారు 18 సంవత్సరాల వయసున్న ఇద్దరు కొడుకులకు దూరంగా ఉంటున్నాడు. తండ్రి ఇచ్చిన పొలం సాగుచేసుకుంటూ స్వప్న తన ఇద్దరు కొడుకులతో కలిసి తండ్రి దగ్గరే ఉంటోంది. పొలం కావాలంటూ మల్లేష్ తరుచూ తన భార్య పిల్లలు మామ నర్సయ్యతో గొడవ పడుతూ వేధించేవాడని, ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి మద్యం మత్తులో మామ నర్సయ్యతో గొడవ పడుతూ కర్రతో దాడికి పాల్పడడంతో తలకు తీవ్రగాయాలై రక్తం మడుగులో అక్కడికక్కడే మృతి చెందాడు.అడ్డు వచ్చిన అత్త నర్సమ్మను సైతం తీవ్రంగా కొట్టడంతో సృహ కోల్పోయిందని ఆమెను వైద్యం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. నర్సయ్య మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## దశ దినకర్మ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులుమేకల రమేష్

### ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన,కుంపటి ముక్కంటి భార్య శిరోమణి దశదినకర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, మరియు ఈ యొక్క కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ ఉపసర్పంచ్ కుంపటి రమేష్ మరియు కుంపటి ఏసు పాదం రమేష్, శిరీష కళ్యాణ్ కొరకుప్పల జోజి తదితరులు పాల్గొని శిరోమణి కి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఆదర్శ వంతమైన యువజన నాయకుడు

### ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



మధిర మండలం తొండల గోపవరం పంచాయతీ పరిధిలోగల తొండల గోపవరం తొర్లపాడు సాయిపురం గ్రామాలలో వీధిలైట్లను మరియు వాటర్ పైప్ లైన్ లీకేజ్ సరిచేయటం దోమల నివారణ కొరకు ఫాగింగ్ చెపించటం కోసం మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ తన సొంత ఖర్చుతో పని చేయించడం జరిగినది ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక ఎన్నికలు నిర్వహించుటకు బీసీ కుల గణన చేస్తుండటం వలన కొంత ఆలస్యం అవుతుండడం గ్రామపంచాయతీలో తగినన్ని నిధులు లేనందున గ్రామంలో వీధిలైట్లు మరియు గృహాలకు సరఫరా కాబడే పైప్ లైన్ లీకేజ్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే వర్షా కాలం కావడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన ప్రజలు రోగాలను బారిన పడకుండా ఉండటం కొరకు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్కనందిని సూచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రానున్న రోజుల్లో భట్టి విక్రమార్క గారి యొక్క సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు పాటుపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ షేక్ కన్నా%శీ% సాహెబ్ నరెడ్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ బొబ్బిళ్ళ వీర వెంకయ్య కాశిబోయిన లక్ష్మణరాజు వేల్పుల సత్యనారాయణ వేల్పుల సాంబయ్య కాశి బోయిన రామారావు కాశి బోయిన శేషు కుమార్ పంచాయతీ గుమస్తా శివకృష్ణ తదితరుల పాల్గోన్నారు.

# మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లో బస్సులు నడపండి

## అన్ని మండల కేంద్రాలలో బస్టాండ్లను నిర్మించి మౌలిక సదుపాయాలుకల్పించండి.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విన్నవించిన గౌరవమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



### ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పబ్లిక్ రవాణా కనెక్టివిటీ, ఆర్టీసీ బస్టాండ్ ల నిర్మాణం, నవీకరణ, ఆయా రూట్లలో నడపాల్సిన బస్సుల సంఖ్య, ఆర్టీసీ సంబంధిత విషయాలపై అన్ని మండలాల ముఖ్య నాయకులతో సమావేశం.

నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్ని ఆర్టీసీ బస్సులు కావాలి ఏ ఏ రూట్లో ఎక్కువగా నడపాలి, ఆ రూట్లలో ఏ ఏ సమయాలలో నడపాలి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల కేంద్రాలలో ఆర్టీసీ బస్సు స్టాండ్ ల నిర్మాణం నవీకరణ విషయాలపై కూలంకుషంగా మండల నాయకులతో చర్చించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ని కలిసి నియోజకవర్గానికి కావలసిన ఆర్టీసీ బస్ స్టాండ్లు, బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పన, వివిధ రూట్ లలో నడపాల్సిన బస్సులకు సంబంధించి వినతి పత్రం అందజేసిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మంత్రి కి విన్నవించిన అంశాలలోమునుగోడు, చండూరు, మర్రిగూడ,చౌటుప్పల్ బస్టాండ్లలో మౌలిక సదుపాయాల కల్పన తో పాటు నవీకరణ పనులునాంపల్లి నారాయణపూర్ మండల కేంద్రాలలో కొత్త బస్టాండ్ ల నిర్మాణం నియోజకవర్గ వ్యాప్తంగా 21 రూట్లలో బస్సు సర్వీస్ ల పునరుద్ధరణ చేయాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 21 ఆర్టీసీ రూట్ ల వివరాలు నల్గొండ - మాల్ వయా మునుగోడు చెల్లెడు గట్టుపల్ శివన్నగూడ మర్రిగూడ.దేవరకొండ - యాదగిరిగుట్ట వయా మల్లపు రాజు పల్లి నాంపల్లి మర్రిగూడెం గట్టుప్పల్ జనగాం నారాయణపూర్ చౌటుప్పల్ వలిగొండభువనగిరి .ఇబ్రహీంపట్నం- గుర్రంపోడు వయా లోయపల్లి శివన్న గూడెం మర్రిగూడెం దామెర నాంపల్లి నార్కెట్పల్లి - దేవరకొండ వయా బ్రాహ్మణ వెల్లంల, మునుగోడు చండూరు పెద్దాపురం నాంపల్లి పసునూరు మల్లేపల్లి నల్గొండ - ఇబ్రహీంపట్నం వయా మునుగోడు కొంపల్లి వెలమకన్నె గట్టుప్పల్ శివన్న గూడెం లోయపల్లి దేవరకొండ - హైదరాబాద్ వయా పాల్వాయి రేవల్లి గట్ల మల్లేపల్లి, నాంపల్లి మర్రిగూడెం మాల్ ఇబ్రహీంపట్నం - నారాయణపూర్ వయ కడీల బాయి తండా, తూంబాయి తండ, వెంకం బావి తండా నార్కట్పల్లి - శ్రీశైలం ( ఎక్స్ప్రెస్) వయా నార్కెట్పల్లి చిట్యాల మునుగోడు చండూరు నాంపల్లి డిండి నల్గొండ - దేవరకొండ వయా మునుగోడు చండూరు గుండ్రపల్లి చామలపల్లి వెంకటంపేట్ మల్లేపల్లి నల్గొండ - చౌటుప్పల్ వయా మునుగోడు పలివెల కిష్టాపూర్ వెలిమినేడు పలివెల - హైదరాబాద్ పలివెలలో నైట్ హాల్ట్ చేసి ఉదయం 5 గంటలకు ఇబ్రహీంపట్నం - కమ్మ గూడెం( మర్రిగూడెం ) వయా ఇబ్రహీంపట్నం మాల్ మర్రిగూడెం వట్టిపల్లి దామర భీమనపల్లి కమ్మగూడెం నేరెళ్లపల్లి చండూరు దేవరకొండ - యాదగిరిగుట్ట వయా నాంపల్లి చండూరు మునుగోడు చిట్యాల భువనగిరినల్గొండ - మాల్ వయా నల్గొండ కనగల్ చండూరు నాంపల్లి మర్రిగూడ మాల్ నల్గొండ - చిట్యాల వయా మునుగోడు సింగారం ఊరుకొండి తాళ్ల వెళ్లాంల నల్గొండ - మునుగోడు వయా దోమలపల్లి కాల్వపల్లి పులిపల్పుల జనస్తాన్పల్లి దిల్సుక్ నగర్ - నారాయణపూర్ ( నైట్ హాల్ట్ ) వయా చేరిగూడెం చిమ్మిరియాల గుడిమల్కాపురం నాలుగు ట్రిప్పులు దిల్సుక్ నగర్ - గట్టుప్పల్ ( నైట్ హాల్ట్ ) రెండు ట్రిప్పులు నల్గొండ - చౌటుప్పల్( గుజ్జ నైట్ హాల్ట్ ) వయా మునుగోడు పలివెల గుజ్జ కోతులారం చౌటుప్పల్ నల్గొండ - హైదరాబాద్ వయా చండూరు శివన్న గూడెం మర్రిగూడెం మాల్ మూడు ట్రిప్పులు దిల్సుఖ్నగర్ - చండూరు వయా శివన్న గూడెం లోయపల్లి కేవీ పల్లి లెంకలగూడెం

# ప్రజా సమస్యలపై ప్రజావాణిలో సిపిఎం దరఖాస్తులు

### ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్

### ప్రతినిధి.మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రజా సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు.ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ లపై ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు అందులో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు కరెంటువాడుకున్న వారికి ఉచితం. విద్యుత్తు వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తులు గృహజ్యోతి పథకం వద్ద టిక్ మార్కు కొట్టినను కొంతమంది పేర్లు కంప్యూటర్లో టిక్ మార్కు నమోదు కాకపోవటం వలన వారికి విద్యుత్ బిల్లులు వస్తున్నాయి వారిని ఆ బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ వారు ఒత్తిడి చేస్తున్నారు. అర్హత ఉన్న వారికి జీరో బిల్లు వచ్చే విధంగాచూడాలని ఒక దరఖాస్తుని సమర్పించారు అలాగే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నను పాసు బుక్కు రద్దు కాలేదని కన్వర్షన్ అయిన భూముల పాసుబుక్స్ వెంటనేరద్దు చేయాలని మరో వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంమండలకమిటీసభ్యులు గుగులోతు పంతు తెల్లాకుల శ్రీనివాస్ శాఖసభ్యులు ఉప్పర శ్రీను గద్దె రామారావు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల అకాడమి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న అకాడమి అధ్యాపకులకు ప్రభుత్వం సిఆర్టి లతో కూడిన వేతనం అందించాలి

రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అకాడమిక్ ఉపాధ్యాయులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ నాయక్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ వారి యొక్క సమస్యల పైన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్స్పెక్టర్ ఉపాధ్యాయులు గత 8సం "రాల నుంచి చాలీచాలని వేతనాలతో పని స్తున్నారు.కాబట్టి మా యొక్క జీతాలను ఇదే డిపార్ట్మెంట్లో పని చేస్తున్న సిఆర్టి లతో సమాన వేతనం ఇప్పించేలా ప్రభుత్వానికి విన్నవించేలా చేయాలని కోరినారు.ముఖ్యంగా అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని అన్నారు.దీనికి ఎంపి సానుకూలంగా స్పందించి తప్పకుండ మీ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకోని వేసల్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు నర్సింలు,రాజు,రాములు,ఘంటసాల పెంటయ్య ఉన్నారు.

# తప్పిపోయిన విద్యార్థులను హాస్టల్ కు అప్పచెప్పిన మాడ్గుల పోలీసులు

### కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు




మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లి లోని సెయింట్ గైతాన్స్ స్కూల్ కు చెందిన హాస్టల్ నుండి ఇద్దరు విద్యార్థులు ఆకాష్ మరియు రాజవీర్ లు ఇద్దరు గత రెండు రోజులు శని మరియు ఆది వారాలలో సెలవు దినం కావడంతో తమ తల్లిదండ్రులు తమని చూడటానికి రాలేదని తమలో తాము బాధ పడుతూ ఎవ్వరికి చెప్పకుండా హాస్టల్ గోడ దూకి పారిపోయారని సమాచారం రాగానే వెంటనే వివిధ వాట్సాప్ గ్రూపులలో వారి ఫోటోలను షేర్ చేయగా వారు ఆకుతోటపల్లి గేట్ వద్ద ఉన్నారని సమాచారం తెలియడంతో పెట్రోలింగ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రోషనప్ప మరియు కానిస్టేబుల్ రాషేద్ ఖాన్ లు స్పందించి వారిని గుర్తించి తల్లిదండ్రుల సమక్షంలో హెూస్టల్ వార్డెన్ కు అప్పగించినారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు నగదు ప్రోత్సాహం అందజేత

### ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో సోమవారం రోజున కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో జోగన్ పల్లి గ్రామ పాల ఉత్పత్తి దారులకు నగదు ప్రోత్సాహం అందజేశారు.ఈ పథకంలో భాగంగా పాల ఉత్పత్తి దారుడు పశుగ్రాసాన్ని సాగు చేసిన వారికి 1500/- రూపాయలను,10 గుంటలలో సాగు చేసిన వారికి 3 వేల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాల ఉత్పత్తిదారుల పిల్లలు తొమ్మిదో తరగతి మరియు పదో తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఒక్కొక్కరికి 800 రూపాయల చొప్పున స్కాలర్షిప్ల కూడా మంజూరు చేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని పాల ఉత్పత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలు

### ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



సైబర్ నేరాల పట్ల పోలీసులు అనునిత్యం అవగాహన కల్పిస్తున్నప్పటికీ, కొంతమంది మాత్రం బలి అవుతూనే ఉన్నారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామానికీ చెందిన పంజాల తిరుపతి అనే వ్యక్తి తన స్నేహితునికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపగ ట్రాంజక్షన్ కావటం లేదని గూగుల్ సర్చ్ లో ఆంధ్రాబ్యాంక్ కస్టమర్ కెర్ నంబర్ తెలుసుకొని ఫోన్ చేయగా వారు అడిగినా వివరాలు తెలిపాడు. తెలిపిన వెంటనే అతని అకౌంటు నుండి 1,40,999 రూపాయిలు తన అకౌంట్ నుండి డెబిట్ అయినవి. విషయం తెలుసుకున్న సదరు బాధితుడు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ తెలిపారు.

# కల్లూరు వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలి

మాజీ సర్పంచ్ అంజయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం కల్లూరు వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలని కల్లూరు తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు కల్లూరు వాగుపై నుండి రాకపోకలు నిలిచిపోవడంతో చుట్టుపక్కల గ్రామాల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు లోలెవెల్ వంతెన ఎన్నిసార్లు మరమ్మత్తు చేసినా కూడా కొట్టుకుపోవడంతో అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యే సంజయ్ లో లెవెల్ వంతెనను పరిశీలించారని అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారని అంజయ్య పేర్కొన్నారు. హై లెవెల్ వంతెన నిర్మాణం త్వరగా చేపట్టి నిర్మాణం చేయాలని అంజయ్య ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు

# ఇంద్రసేన యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక...

అధ్యక్షుడిగా సోమిడి రఘు

ప్రజా గొంతుక ప్రతినిధి , కోరుట్ల



ఇంద్రసేన యూత్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెట్ పల్లి పట్టణంలోని ఇంద్రనగర్ లో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా సోమిడి రఘు, ఉపాధ్యక్షులుగా పొట్ట గోపాల్ (గోపి), అమ్ముల పవన్, మాస నిఖిల్, ప్రధాన కార్యదర్శిగా అమ్ముల ప్రవీణ్, సహాయ కార్యదర్శిలుగా మద్దెల వసంత్, కోల నవీన్, కోశాధికారిగా సోమీడి దిలీప్, గౌరవ అధ్యక్షులుగా పొట్ట లక్ష్మీ నరసయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గా పొట్ట ప్రసాద్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యులుగా సోమిరెడ్డి రాజ్ కుమార్, ఆంజనేయులు, సోమిడి శ్యామ్ సాహెూ, సోమిరెడ్డి శివ, సలహా కమిటీ సభ్యులుగా జంగం విజయ్, గోరుమంతుల సుధాకర్, పొట్ట ప్రేమ్, గోరుమంతుల ప్రభాకర్, శ్రీనివాస్, మద్దెల నితిన్, ప్రచార కమిటీ సభ్యులుగా బూరం భానుచందర్ భూరం నరేష్,లు ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గాన్ని యూత్ సభ్యులు అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆత్మహత్యలు బాధాకరం

## వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి

## ఎల్పీ న్యూస్ సీఈఓ తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తరి రాజశేఖర్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జర్నలిస్టులకు ప్రతినెల ప్రభుత్వం జీతం కేటాయించాలి అని ఎల్పీ న్యూస్ సీఈఓ తరి రాజశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఆత్మహత్యలపై ఎల్పీ న్యూస్ సీఈఓ, తరి రాజశేఖర్ స్పందించారు.. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా తరి రాజశేఖర్ మాట్లాడుతూ, మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఐదు రోజుల లోపు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు తరి రాజశేఖర్ హెచ్చరించారు. నాలుగు రోజుల వ్యవధిలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఇద్దరు జర్నలిస్టుల ఆత్మహత్యలు జర్నలిజంపై ఆధారపడి బతుకుతున్న వారి జీవితాల్లోని దుర్భర పరిస్థితులకు అద్దం పడుతున్నాయని అన్నారు. మంగళవారం గోదావరిఖని పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నాయిని మధునయ్య, శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో మరో యువ పాత్రికేయుడు యోగి రెడ్డి కుమార్తెతో సహా ఆత్మహత్యలు తమను కలచి వేశాయని అన్నారు. యాజమాన్యాల నుండి జీతభత్యాలు లేకపోయినా, సమాజ హితమే లక్ష్యంగా అనేకమంది జర్నలిజం వృత్తిపట్ల ఆకర్షితులై, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలోనూ 200 మందికి పైగా జర్నలిస్టులు ఆర్థిక పరిస్థితులు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మాదిగ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా, జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి, దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ బ్యూరోక్రాట్ల చేతుల్లో, మీడియా అకాడమీ ఒక సంఘానికి నేతృత్వంవహిస్తున్న నేత కనుసన్నల్లో నడుస్తుండడం వల్ల,యావత్ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి ఈ వ్యవస్థల పట్ల సంపూర్ణ విశ్వాసం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతున్న అన్ని సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ తెలంగాణ జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను ప్రభుత్వం రూపొందించాలని, ఇందుకుగాను అని సంఘాల నేతలతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో జర్నలిస్టుల పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య భీమా పథకం రూపొందించాలని, రాష్ట్రంలో పత్రిక యాజమాన్యాలకు జారీ చేస్తున్న ప్రకటనలు నుండి ప్రభుత్వం కొంత మొత్తాన్ని రికవరీ చేసి దానిని జర్నలిస్టుల సంక్షేమం కోసం వేయించాలని తరి రాజశేఖర్ డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిది లోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో విపంచి ఫౌండేషన్ ఆద్వర్యం లో గంజాయి -మత్తు పదార్ధముల డ్రగ్స్ నియంత్రణపై 350 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అత్తిదిగా విచ్చేసిన స్థానిక ఎస్ ఐ ఎం.లక్ష్మయ్య విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ డ్రగ్స్ రహిత సమాజకోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని ,నిషా ముఖ్త్ భారత్ అభియాన్ కార్యక్రమాం లో భాగ్స్వములై డ్రగ్స్ అక్రమ రవాణా ను మరియు వాడకాన్ని అరికట్టడం కోసంప్రతి ఒక్కరూ కృషి చేయాలని , దీనికి సంబందించిన సమాచారాన్ని పోలీసు శాఖకు తెలియచేయాలని ఆయన కోరారు. స్థానిక వైద్యదికారి సి హెచ్ కాటంరాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియ చేసి విద్యార్థినీ విద్యార్థులకువైద్య ఆరోగ్య సంబందమైన సలహాలు సూచనలు అందచేశారు. అనంతరం స్థానిక ఎస్ ఐ గారు డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థినీ విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ బి మహేందర్ రెడ్డి ఆహ్వానం పలికారు ,ఈ కార్యక్రమానికి విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ అద్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ జ్యోతీష నిపుణులు కూరేళ్ళ నర్సింహా చారి ప్రముఖ ఆరోగ్య సామాజిక కార్యకర్త మోత్కూరు శ్రీనివాస్ ,విపంచి ఫౌండేషన్ ప్రోగ్రాం కొ %-%ఆర్డినేటర్ బురుగు గోపి కృష్ణ అధ్యాపకులు చింతల నాగయ్య ,రవి షి టీమ్ సిబ్బంది మమత,అన్నపూర్ణ యోగా గురువు అంజనేయులు హెచ్ఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కుటుంబంలో చిచ్చు రేపుతున్న వారినీ శిక్షించాలి




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం మా కుటుంబంలో చిచ్చు పెడుతున్న పై చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం లోని టేకులపల్లి గ్రామానికి చెందిన శీలం సంజీవ్, శీలం సుగుణాకర్ కోరారు. సోమవారం మంచిర్యాల ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ ఇటీవల కొన్ని పత్రికలలో,న్యూస్ ఛానెల్ లో శీలం. పోచయ్య ,శీలం. బాయక్క గురించి వచ్చిన వార్తలలో వాస్తవం లేదని అది అంత అవాస్తవమని శీలం. పోచయ్య మా చిన్న నాన్న అవుతాడని అతను జనక పూర్ గ్రామానికి చెందిన ముసిపట్లసత్తయ్య కుటుంబానికి సుమారుగా 40 సంవత్సరాలు గా అన్ని రకాలుగా అతని సేవలు వినియోగించుకుంటు అతని సేవలకు ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా ఇప్పుడు అతని ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేదని,ఇలాంటి పరిస్థితుల్లో మా కుటుంబ సభ్యులలో వివాదాలు నెలకొల్పి అతని బలహీనతను ఆసరాగా చేసుకున్ తనకు ఉన్న అండదండలతో మా అమ్మ శీలం బాయక్కను, మా కాక శీలం పోచయ్య ను ఉసిగొల్పుతూ ప్రభుత్వ అధికారుల,కార్యాలయల వద్దకు పంపిస్తూ లేనిపోని మాయ మాటలు చెపూ వారిని ప్రేరేపిస్తూ అనేక విబేధాలు సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు వారికి పెట్రోల్ డబ్బా కవర్ లో పెట్టి పంపించినారని వారి యోగ క్షేమాలు, ఆరోగ్య పరిస్థితి లను చూసే బాధ్యత మా పైన ఉందన్నారు. కానీ మా కాకను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు వెళితే చంపడానికి వస్తున్నవా అంటూ నన్ను జనార్దన్ బెదిరింపులకు గురిచేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని స్థానికంగా విచారణ జరిపించి మా కాకను మాకు అప్పగించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీలం బాయక్క కుమారులు సంజీవ్, సుగుణకర్ లు పాల్గొన్నారు

## కొమ్మూరిని కలిసిన నిడిగొండ శ్రీనివాస్

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీసు వద్ద జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డిటర్ నిడిగొండ శ్రీనివాస్ కలిసి తిరుపతి వెంకటేశ్వర చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదం వారికి అందించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొన్నారు.




# బచ్చన్నపేటలో చెక్కుల పంపిణీ

## కెసిఆర్ కు పేరు వస్తుందని నీళ్లు ఆపారు

ప్రజా గొంతుక డెస్క్



జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ నిధి ఫంక్షన్ హాల్ నందుసీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు ఐన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మండలము లోని 65 మంది లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం లోని పేద ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా కానీ ప్రభుత్వ దావకానికి వెళితే సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇప్పిస్తానని అలాగే నీలిమ హాస్పిటల్ కి వెళితే పూర్తి ఉచితంగా వైద్యం చేస్తారని,అలాగే ఏ ఆరోగ్య సమస్యలు వచ్చిన మన యొక్క ఆఫీస్ కి కాంటాక్ట్ అవుతే మీ సమస్యలను పరిష్కరిస్తామని, నేను మీకు అందుబాటులో ఉంటా అని చెప్పినా అదే మాటకి కట్టుబడి ఈ తొమ్మిది నెలల నుండి జనగామ జిల్లా కేంద్రంలోనే ఉంటున్నాను అన్నారు. ఇవాళ వర్షాలు సరిగ్గా పడనందున చెరువులు కుంటలు ఇంకా కూడా నిండని పరిస్థితి ఉంది గోదావరిలో నీళ్లు ఉన్నప్పటికీ కూడా ఎత్తిపోయడానికి మోటార్ లో ఉన్న చెరువు నింపడానికి కాలువలు ఉన్న ఈ ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది. బచ్చన్నపేట ఎత్తైన ప్రాంతంలో ఉంది దీనికోసం సాగునీరుకు నీరు ఇవ్వాలని చెప్పి అసెంబ్లీలో గట్టిగా కొట్లాడిన, చాలామంది రైతులు ఇప్పటికీ కూడా వరి నాట్లు పూర్తిగా వేయలేదని దీనిని దృష్టిలో ఉంచుకొని వెంటనే దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలకు నీరు అందించాలని , ప్రభుత్వం కక్షపూరితంగా వివరించకూడదు ప్రజలను దృష్టిలో ఉంచుకొని పనులు చేయాలని, అన్నారు కెసిఆర్ కాళేశ్వరం కట్టించాడని, కాలువలు తీసుకొచ్చాడని వీటి ద్వారా నీరు ఇస్తే కేసీఆర్ కి పేరు వస్తుందని ఒక కక్షపూరితంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఈ విధంగా చేస్తే రైతులు నష్టపోతున్నారు ఇప్పటికి కూడా రైతులకు రైతుబంధు రాలేదు,రైతు రుణమాఫీ గాని రైతు బంధు గాని గతంలో అందరికీ ఇచ్చాం, ఇప్పుడు కూడా అందరికీ ఇవ్వాలని మేము కొట్లాడుతున్నాం ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, కృష్ణంరాజు ,కనకయ్య గౌడ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకటరెడ్డి, షబ్బీర్ , నరేందర్, యాకం రెడ్డి ,శివకుమార్ గౌడ్ , సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఆర్థిక సహాయం అందజేత.

## ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా, మండలం, పోచన్నపేట గ్రామంలో గోరంత మల్లేశం అనారోగ్యం తో చనిపోవడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు, పోతుల రాములు యాదవ్ అందజేశారు అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో, కోక్కలకొండ బాబు, బుడిగె రామచంద్రం, కాన్రాజు బిక్షపతి,నర్మెట బాలరాజు, నరసింగ ఎల్లేష్, కోక్కలకొండ లింగం, తదితరులు, పాల్గొన్నారు.



## మంథని పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా డేగ రమేష్.

ప్రజా గొంతుక న్యూస్/మంథని

పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా డేగ రమేష్, ఈరోజు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నేర నియంత్రణలో టెక్నాలజీని ఉపయోగించుకుంటూ కేసులను త్వరి తగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. మధ్య వర్తులు లేకుండా ప్రజలు స్వతహాగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఆయన సూచించారు..అదేవిధంగా గంజాయి ఇతర డ్రగ్స్ సరఫరా చేసే వారిని వినియోగించే వారిపై చట్ట ప్రకారంగా కఠిన చర్య లు తీసుకుంటామన్నారు. సైబర్ సంబంధించిన నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తామని ప్రజలందరూ పోలీసులకు ఎల్లవేళలా సహకరించాలని ఆయన కోరారు...



## నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని డీసీపీకి ఫిర్యాదు చేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్.



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లాలో కొంతమంది జర్నలిజానికి సంబంధం లేని వాళు రిపోర్టర్ గా పేరు చెప్పుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు డేగా సత్యం, పింగళి సంపత్రెడ్డి డీసీపీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జర్నలిస్టుల వృత్తి చాలా కీలకమైనదని అలాంటి పవిత్రమైన వృత్తిని కొంతమంది నకిలీ విలేకరులు అక్రమ వసూళ్లతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టు వృత్తికి కళంకం తెస్తున్నారని పేర్కొన్నారు. పేపర్ సంస్థల పేర్లు చెప్పుకుంటూ వార్షికోత్సవం సభలంటూ విద్యా సంస్థలకు వెళ్లి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు , ఈ మధ్య కాలంలో ఇలాంటి ఘటనలు మంచిర్యాల జిల్లాలో తరచుగా జరుగుతున్నాయని అలాగే జర్నలిజానికి సంబంధం లేని వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై , కార్లపై ప్రెస్ స్టిక్కర్ వేసుకొని తిరుగుతున్నారని పేర్కొన్నారు . మీడియా జర్నలిస్టుల పేరును వాడుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీసీపీని కలసి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి ,కార్యనిర్వహణ కార్యదర్శులు దేవరాజ్, దబ్బేట తిరుపతి, కార్యవర్గ సభ్యులు ఏ రాజేష్, ఎనగందుల సత్యం ఉదయ్ కుమార్, సభ్యులు రమేష్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని ,బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రజలు నమ్మరు...

## గొప్పలు చెప్పుకోవడం తప్ప ఎమ్మెల్యే పల్లా చేసింది ఏమీ లేదు

## బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి భావితరాల రైతుల సంక్షేమం కోరి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి తన సొంత డబ్బులతో ఎస్టమేంట్ తీపించి ఎత్తయిన ప్రాంతమైన జనగామ, చేర్యాల నియోజకవర్గాల బీడు భూములకు నీరును అందించడానికి కాలువలు తీయించిన అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. వర్షాలు పడక చెరువులు కుంటలు నిండకపోవడంతో రైతన్నల మేలుకోరి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి, మంత్రులతో సంప్రదించి, దేవాదుల ప్రాజెక్టుల ఇరిగేషన్ ఎస్ఇ, ఏఈ లతో మాట్లాడి ఇప్పుడు నీళ్లు రావడానికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు . ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తపస్ పల్లి నుండి సిద్దిపేటకు వెళ్తున్న నీళ్లు వెళ్లకుండా ఆపాలని అన్నారు. లేనిచో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. జీవో ప్రకారం తపస్పల్లి ప్రాజెక్టు నుండి జనగామ ,చేర్యాల ప్రాంతాలకు మాత్రమే నీటిని వాడుకోవాలని అప్పటి జీవో ఉండగా మాజీ మంత్రి హరీష్ రావు నీటిని తీసుకువెళ్లి, దానికి సహకరించిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రైతులకు నీరు అందకుండా చేశారని, ఇప్పటి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా అదే విధంగా వారి బాటలో నడుస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం జనగామ నియోజకవర్గం అభివృద్ధి కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పనిచేస్తుంటే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అంతా నేనే చేసినని గ్రామాలలో చెప్పుకొని తిరుగుతున్నారని అన్నారు. ఎవరు టిఆర్ఎస్ పార్టీని ,టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను నమ్మే పరిస్థితి లేదని తెలియజేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, , అల్వాల ఎల్లయ్య ,జ్యోతి భాస్కర్, ఆకి రెడ్డి శ్రీధర్, ఎద్దు హరీష్ ,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఫ్రీ బస్సు పాస్ లు

## అందించిన జంగిటివిద్యనాథ్

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండలంలో నిరుపేద ప్రజల ను ఆదుకుంటూ, ఆర్థిక సహాయాలు అందిస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ విద్యార్థులకు ఫ్రీ బస్సు పాసులు అందించి అండగా నిలిచారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోని పలు గ్రామాల నుండి వారి పాఠశాలలకు బస్సులో వెళ్లే నిరుపేద కుటుంబానికి చెందిన బాలురు సుమారుగా 200 మందికి స్వంత డబ్బులతో ఫ్రీ బస్ పాస్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జంగిటి జంగిటివిద్యనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి ,బాలకిషన్ గౌడ్ ,అల్వాల ఎల్లయ్య ,దిడిగా రమేష్, ఎద్దు హరీష్ ,నిమ్మ కరుణాకర్ రెడ్డి, మేకల ఉపేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

